**వేలుమణి చేసింది చిన్న తప్పు-**

ఆయినా ఆర్నెల్ల జైలుశిక్ష పడింది.

వేలుమణి తండ్రి ఫ్యాక్టరీలో కార్మికుడుగా పన్చేసేవాడు ఆయన జీతం తిండికి, బట్టకిగూడా చాలేదికాదు అందువల్ల పిల్లల చదువు గురించి ఆలోచించే వీలుగాని, స్తోమతగాని కన్పించిందికాదు ఆ కారణంగానే వేలుమణి చదువుకోలేదు. అది అతడి తప్పు కాదు అతడి తండ్రిదీ కాదు ఆర్థికస్తోమత, వ్యవస్థల తప్పు, కాని శిక్షననుభవించింది మాత్రం వేలుమణే చదువులేని కారణంగా మంచి వుద్యోగం దొరికింది కాదు తండ్రిని అనుసరిస్తున్న వాడిలా, పితృకార్య పరిపాలకుడిలా అదే ఫ్యాక్టరీలో ఇంకొంచెం చిన్న కార్మికుడిలా జీవితానికి శ్రీకారం చుట్టేడు ఏ విష ఘడియల్లో ఆ ఫ్యాక్టరీలో అడుగు పెట్టేడోగాని, అప్పట్నించి పన్చేసిన రోజులకన్నా, ఫ్యాక్టరీ గేటుకి వేసిన రాక్షసి తాళాల్ని చూసి తిరిగొచ్చే రోజులే ఎక్కువ వేలుమణి అది తన దురదృష్టం

# విషాదం

శంకరమంచి పార్థసారధి



అనుకున్నాడు. కాని ఫ్యాక్టరీ యజమాని దాన్ని నడపటంకంటె మూసెయ్యటమే అదృష్టంగా, లాభసాటిగా భావించాడు. ఫలితంగా వేలుమణి శాశ్వత నిరుద్యోగి అయ్యి, దేశంలోని మిగతా లక్షలాది నిరుద్యోగ సోదరులలో తనూ ఒక డయ్యాడు.


అప్పట్నించి అతడి జీవితంలో అంధ కారం వ్యాపించింది. దారి కనిపించని చీకట్లలో, బుసలు కొట్టి భయపెడుతున్న సమస్యల కోరలనుంచి ఎలా తప్పించు కోవాలో, భార్య, ఇద్దరు పసికూనలని ఎలా బ్రతికించుకోవాలో, రక్షించుకోవాలో తెలీక రోడ్లవెంట పిచ్చిగాను, వెర్రిగాను తిరిగేదు వేలుమణి. ఒంట్లో ఓపిక, భవి ష్యత్తుపైని ఆశ మాయమైనాయి. కాని సమస్యకి పరిష్కారం, జీవితానికి దారి కనిపించినాయ్ కాదు. అతడిలో నిస్సత్తుప నిరాశ వ్యాపించి, తప్పుకి, ఒప్పుకి మధ్య నున్న సరిహద్దు రేఖపై అయోమయ స్థితిలో నిల్చునుండగా—

చిన్న సంఘటన జరిగింది.

ఆరోజు...

వేలుమణి భార్య లచ్చమ్మ పిల్లవాడికి పాలడబ్బా కావాలంది. తనకోసం ఏమీ అడగని ఆమె ముప్పై గంటలుగా పాలు లేక తల్లడిల్లి పోతున్న పిల్లవాడికోసం పాలడబ్బా అడిగింది. ధనస్వామిక ప్రపంచంనుంచి, కనికరం లేని మను షుల నుంచి పసివాళ్ళని కాపాడటానికి ఆడదాని అధరాల్లోనే ఆహారాన్ని పొదిగిన ఆ పాలాక్షుడు లచ్చమ్మ విషయాని కొచ్చేసరికి మాత్రం ఆ సంగతి మర్చి పోయినట్లున్నాడు. క్షీరకుండలు కావల సిన ఆమె రొమ్ములు రబ్బరు తిత్తులుగా





మిగిలి పోయినాయ్. పసివాడి ఆకలి ఓర్చింపకాడు. ఆకలి తీరాలంటే పాల డబ్బా కావాలి. పాలడబ్బా కావాలంటే డబ్బులు కావాలి.

భార్య చెప్పిన సంగతి వినంగానే వేలుమణికి వెన్నుపూస కదిలింది. ఒళ్ళంతా చెమటలతో నిండిపోయింది. పసివాడి ఆక్రందన చెవుల్లో సూదులు గుచ్చుతున్నట్లుగా అనిపించింది. భార్య కళ్ళలోకి చూడలేక రోడ్డుపైకొచ్చేడు. అలవాటైన రోడ్లపైని అలవాటు ప్రకారం కాళ్ళీడ్చుకుంటూ తిరిగేడు. కాస్సేపటికి కన్ను తిరగటంచేత కాళ్ళు నిశ్చలంగా నిల్చుండి పోయినాయ్.

వేలుమణి తిరుగుతున్న కళ్ళతోటే చుట్టూ తలత్రిప్పి చూసేడు. ఎదురుగా మెడికల్‌షాపు. షాపునిండా జనం. వాళ్ళ మధ్యనించి బీరువాల్లో వరుసగా కనిపిస్తున్న పాల డబ్బాలు. అతడి కళ్ళు క్షణకాలం తళుక్కున మెరిసినాయ్. ఆ బీరువాలోని డబ్బా తన చేతిలోని సంచీలోకి రావాలంటే పచ్చ కాగితాల మార్పిడీ కార్యక్రమముందన్న కఠిన వాస్తవికత గుర్తుకొచ్చి ఆ వెలుగు చప్పున మాయమైపోయింది. కదలి ముందుకెళ్ళబోయి ఖరీదెంతో తెల్సుకునే సదుద్దేశ్యంతో షాపులోకి అడుగు పెట్టాడు.


షాపు రద్దీగా వుంది. కల్తీ తిండి తిన్న జనం ప్రాయశ్చిత్తంగా ఎగబడి విరుగుడు మందులు కొనుక్కుంటున్నారు. వేలుమణి కౌంటర్లో తల మునకలుగా వున్న కుర్రాడిని పాలడబ్బా ఖరీదెంతని అడిగాడు. అతడు బీరువాలోంచి ఆ డబ్బాని తీసి వేలుమణి ముందుంచి ఇరవై ఆరు రూపాయలని చెప్పి, ఎవరో పిలవటంచేత ప్రక్కకెళ్ళాడు.

వేలుమణి ఆ డబ్బాని తన రెండు చేతుల్లోకి తీసుకున్నాడు ఆప్యాయంగా. అప్పటికి అతడిలో ఎటువంటి దురుద్దేశ్యమూ లేదు. అన్నం పెట్టించిన తల్లిని, దాహం తీర్చిన నీళ్ళకుండని, దారి చూపించే భగవంతుణ్ణి చూసినట్లు ప్రేమగా ఆప్యాయంగా, భక్తిగా చూడాలని మాత్రమే ఆ డబ్బాని చేతుల్లోకి తీసుకున్నాడు.

కాని ఆ మరుక్షణం అతని ఆలోచనా ధోరణి మారింది.

ఈ డబ్బాలో నిక్షిప్తమై యున్న పదార్థం ఆకలి పొలిమేరలు దాటిన పసివాడి ప్రాణాలు నిలబెట్ట గలదు. కాని దీనికో విలువ ఏర్పడింది. ఆ పసివాడి క్కూడా లేనిది. ఆ మాటకొస్తే ఏమనిషికి విలువ లేదు. అయినా ప్రక్కింటివారి జామిచెట్టుపైకి రాయి విసిరి, ఫలాన్నందుకుని కడుపు నింపుకుంటే లేని తప్పు ఈ డబ్బాని ఆ సంచీలో వేసుకువెళ్ళిపోయి పిల్లాడి కడుపు నింపితే తప్పేమిటి? జానెడు పొట్టనింపుకోటానికి మనిషిచేసే ఏ పని తప్పుకాదని, అది నింపుకున్నాక చేసే చర్యలన్నీ చట్టాల పరిధిలోకి వస్తాయని గట్టిగా అనుకున్నాడు వేలుమణి ఆ క్షణంలో. కొడుకుపైని ప్రేమ, అతడి పట్ల తన బాధ్యత, తన నిస్సహాయస్థితి- అన్నీ అతడిని ఆపనికి పురికొల్పుంటాయ్.

అతడు అటూ ఇటూ చూసేడు. ఎవరూ తనని గమనించటం లేదని, ఎవరి పన్లో వాళ్ళున్నారని అనుకున్నాడు. అక్కడే అతడు ఘోరంగా తప్పుపడ్డాడు. క్యాష్ కౌంటర్లో కూర్చున్న సిల్కులాల్చీ, బంగారు ఫ్రేం కళ్ళద్దాల్లోంచి తననే



కేవలం-తననే గమనిస్తున్నాయని అతను కనిపెట్టలేక పోయేడు. జీవితంలో మొదటి సారిగా వేలుమణి మంచికి చెడుకి నడుమనున్న సరిహద్దు రేఖని దాటి కుడి నుంచి ఎడంవైపుకొచ్చేడు. తడబడుతున్న చేతుల్లో వున్న ఆ డబ్బాని ఇంకోసారి అన్ని వైపులకి చూసి సంచీలోకి పుటుక్కున జార్చేడు. వెంటనే అక్కడ్నుంచి కదిలి మెట్లు దిగబోయేడు.

సరిగ్గా అప్పుడు సిల్కు లాల్చి గట్టిగా అరిచింది. ఆ అరుపుకి బంగారు ఫ్రేం కళ్ళజోడు క్రిందికి జారింది. మెళ్ళోని బిగిసి గొలుసు పుచ్చిన కంఠనాళాలపై చిత్రంగా కదుల్తోంది. వేలుమణి తేరుకుని చూసేసరికి ఇద్దరు వ్యక్తుల చేతుల్లో భద్రంగా వున్నాడు. చుట్టూ జనం వాళ్ళ చూపుల్లో కోపం, అసహ్యం, నోళ్ళల్లో తిట్లు...వెట్టుపైకి విసిరేసరాయి దొరికొచ్చి నెత్తిన పడ్డట్టుగా ఫీలయ్యాడు.

వేలుమణి ఏం మాట్లాడకుండా నిం ద్ర శవంలా చూస్తుండిపోయేడు సిల్కు లాల్చి ఫోన్ తీసింది ... జనంలో గుసగుసలు...పాపం దొంగిలించింది పాం పడ్డాడు! పిల్లాడి కోసమేమో-షమించి పడితేస్తే పోలా? అయినా దొంగతనం ఎంపుకుంటే అరువు కావాలందే సేటు కాదంటాడా-ఆ పనిమీదొచ్చిన గుమాస్తా గారి గుసుపు.... ఇవ్వాళే కాదట గత నెలరోజులుగా షాపులో వస్తువులు పోతూనే వున్నాయిట....ఇవ్వాళ పట్టుబడ్డాడు.

వేలుమణి వులిక్కి పడ్డాడు. నెత్తిమైన రాళ్ళవర్షం కురుస్తున్నట్లనిపించింది. తన గొంతుచుట్టూ ఎవరో చేతులు బిగిస్తున్నట్లనిపించి కళ్ళు మూసుకున్నాడు.

ఇనుప బూట్ల చప్పుళ్ళు, తప్పుకోండని కేకలు, వ్యాన్‌లో ఎక్కించటం, చీకటి కొట్లు, కోర్టుహాళ్ళు, నల్లకోట్ల వరుసలు, జడ్జిగారి విసుగుమొహం, ఆయన గుహ లాంటి పెద్ద నోట్లోంచి బయటపడ్డ చిన్న మాట... ఆర్నెల్లు జైలుశిక్ష .... వేలుమణికి.

* * *

జైలు కటకటాల్లో వెళ్ళేముందు వేలుమణి పశ్చాత్తాప హృదయుడు, చేసిన పని సరైనది కాదని, జీవితంకూడా ఒక విధమైన ఆట లాంటిదని, నిబంధనలు, బాధ్యతలు వుంటాయని, గీసుకున్న గీతల పరిధిలోనే ఆపని ముగించుకోవాలని, గీత

దాటితె గీతాకారుడి జన్మస్థానంలో గీత గోవిందం చదువుకుంటూ కూర్చోవలసి వుంటుందని గ్రహించేడు.

చేసిన పనికి సిగ్గు పడుతూ, బాధ పడుతూ, పశ్చాత్తాపంతో జైల్లోకి ప్రవేశించేడు ఈ ఆర్నెల్ల కాలంలో ఆలోచన్లని, ఆవేశాన్ని మరింత అదుపులోకి తెచ్చుకుని సంపూర్ణ వ్యక్తిత్వంతో బయటకు రావాలని అనుకుంటూ ప్రవేశించేడు.


కాని వేలుమణి ఆశ అక్కడకూడా అడియాశే అయింది. ఆ నాలుగ్గోడల నడుమనున్న ప్రపంచం, బయట ప్రపంచంకన్నా భయంకరమైనదిగా గుర్తించటానికి ఎంతోకాలం పట్టలేదు. తప్పు చేసినవాడి ఆలోచన్లని సక్రమమైన ధర్మ మార్గంవైపు మళ్ళించకపోగా, వాటిని రెచ్చగొట్టి మరింత తప్పుదోవన పరిగెత్తించే పరిస్థితులు ఎదురైనాయ్ వేలుమణికి.

సాయంత్రం అయ్యేసరికి జైలు అధికారులకోసం సారా అక్కడ పుష్కలంగా ప్రవహించేది. ఖైదీలకై కేటాయించిన తినుబండార పదార్థాలు నాలుగ్గోడలమధ్య మాయమయ్యి, అధికారుల ఇళ్ళల్లో ప్రత్యక్షమయ్యేవి. సెంట్రీ సెబాష్టియన్ సారా తాగేక, తూలుకుంటూ వేలుమణి సెల్‌లోకొచ్చేవాడు సుఖంకోసం, బయటికన్నా భిన్నమైన ప్రపంచం. అంతకన్నా భయంకరమైన ప్రపంచం. ఆడకి మగకి తేడా తెలీని ఆటవిక ప్రపంచం, కాదంటే ఇనుప చువ్వలు మర్మావయవాల్లోకి, గుండుసూదులు గోళ్ళ మధ్యకి కసుక్కున దిగేవి. ఇనుప కడ్డీలు కాళ్ళమైన నాట్యం చేసేవి. మర్నాడు మరింత కఠినమైన, కష్టతరమైన పన్లు అప్పగించబడేవి

వేలుమణి శరీరం ఆ దెబ్బలని, ఆ బాధలని తట్టుకోలేక రాక్షస కృత్యాలకి తల వొగ్గిందేకాని, మనసు బండబారింది. నెత్తురు వుడికింది. వురకలు వేసింది. ఏళ్ళ తరబడి జైళ్ళతో మగ్గుతున్న ఆడ ఖైదీలు గర్భందాల్చటం, అదెలా సంభవమని అడిగే నాధుడు లేకపోవటం - నేరస్థుల మానసిక ప్రవృత్తిని మరింతగా రెచ్చగొట్టి మునుపటికన్నా పెద్ద నేరాలు చేసేందుకు సిద్ధం చేసే పరిస్థితులు వేలుమణికి ఈ ఆర్నెల్ల కాలంలో ఎన్నో కనిపించినాయ్.

జైలు సూపరిండెంటు పేరు రాంపండు. మనిషి ఎర్రగా, లావుగా జాంపండులా వుండేవాడు. జైలు నిర్వహణ గురించిగాని, ఖైదీల స్థితి గతుల గురించి బొత్తిగా పట్టించుకునేవాడు కాదు. అతడు భార్యకి బందీ. సెబాష్టియన్ అతడికి నమ్మిన బంటు. అంచేత అతడెంత చెబితే అంత. జైల్లో పండిన కూరలు, తయారైన అనేక వస్తువులు రాంపండు ఇంటికి పంపేవాడు సెబాష్టియన్. నిజంగా చెప్పాలంటే సెబాష్టియన్ అంటే రాంపండుకి కాస్త బెదురుకూడా వుంది. కారణం- అతడు రాంపండు భార్య ప్రాపకాన్ని విశేషంగా పొందేడు.

ఇప్పుడు వేలుమణి జాగ్రత్తగా గమనించేడు. తోటి ఖైదీల అనుభవాలు వింటున్నప్పుడు అతడికి వొళ్ళు గగుర్పొడిచింది. జైలుకొచ్చిన కొత్తల్లో భార్యాపిల్లల్ని గురించి ఆలోచించేవాడు. బాధపడేవాడు. కాని కాలం గడిచేకొద్దీ అతడికి ఆశ్చర్యం కల్గించే మార్పొచ్చింది. పరిస్థితుల ప్రాబల్యం వల్లనో, ఆవేశంలోనో నేరస్థు



తని ముద్ర వేయించుకుని జైళ్ళలో మగ్గుతున్న తనలాంటి ఖైదీలందరూ జైలు అధికారుల ముందు, వాళ్ళ ప్రవర్తన ముందు చాలా అమాయకులుగా, సాధువులుగా కనిపించటం అతడికి మరింత ఆశ్చర్యం అనిపించింది.

వేలుమణి సహజంగా నిజాయితీపరుడు. అంచేత జైల్లోకూడా నిజాయితీగానే ఆలోచించేడు. తను చేసింది తప్పు. పాలడబ్బాని, దొంగతనం చెయ్యబోవటం నేరం. ఆ విషయం తను కోర్టులోనే ఒప్పుకున్నాడు. ఆర్నెల్ల జైలుశిక్ష విధించారు ఆ షాపులో నెలరోజులుగా జరుగుతున్న దొంగతనాలకు తనే కారణం అన్నారు. నేరస్థుడని, దొంగని ముద్రవేసి ఇక్కడికి పంపేరు

అంతవరకు బాగానే వుంది

కాని ఇక్కడి పరిస్థితేమిటి? మనుషుల ప్రవర్తనేమిటి? ఘోరాతి ఘోరాలు జరిగి పోతున్నాయ్? అమానుష చర్యలు రాక్షస క్రీడలు నిరాటంకంగా సాగిపోతున్నాయ్? ఎవరూ పట్టించుకోరేం? అన్యాయం అని అనరేం? ఆ నల్లకోటు జడ్జిబాబు ఒకసారి ఇక్కడికి దయచేసి ఇవన్నీ తన కంటితో చూడడేం? అంటే ఈ జైళ్ళు ఈ దేశంలో భాగం కావా? బయట వర్తించే నీతి నియమాలు, చట్టాలు ఇక్కడి వాళ్ళకి వర్తించవా?

వేలుమణికి తన అనుమానాలన్నిటికి జవాబులు దొరికేసరికి అతడికి శిక్షకాలం పూర్తయింది. చిన్న నేరం చేసి, చేసింది తప్పని పశ్చాత్తాప హృదయంలో జైలుకొచ్చిన అతడు ఆర్నెల్ల శిక్షకాలం తర్వాత బయటి ప్రపంచంలోకొచ్చేటప్పటికి అతడిలో పశ్చాత్తాపం పూర్తిగా మాయమైంది. దొంగతనం అసలు నేరమే కాదన్న స్థితికొచ్చేడు. కళ్ళు ఎర్రగాను, చేతులు పిడికిళ్ళుగాను, మొహంలో కసి, పగ, ద్వేషాలు నింపుకుని బోనులోంచి తప్పించుకుని వూరిమీద పడ్డ పులిలా బయటి కొచ్చేడు.

కారాగారాలు నేరస్థుల మానసిక ప్రవృత్తిని మార్చి మంచి దార్లోకి మలచగలిగే ఆలయాలు, వాళ్ళల్లో ధర్మచింతన, నీతి నిజాయితీలపట్ల అభిలాష పెంపొందింపచేసే విద్యాలయాలు కావాలి గాని, వుగ్రవాదులను తయారు చేసే కర్మాగారాలు కాకూడదు

విడుదలయ్యాక వేలుమణి ఇంటికెళ్ళకుండా పిడికిళ్ళు బిగించి "విప్లవం, విప్లవం" అనుకుంటూ అడవులు పట్టి తిరుగుతున్నాడని జనం చెప్పుకుంటారు

వేలుమణి చేసింది చిన్న తప్పే!

కాని రేపు శిక్ష ననుభవించాల్సింది సమాజం

కారణం'–రా?

*